19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 19 జులై 2025 పేజీలు : 8

## నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 18 :** హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను పరిశీలించి, గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో జరుగుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను నేషనల్ హెల్త్ మిషన్, ఎన్.హెచ్.ఎం నిధులతో 20 లక్షల నాణ్యత ఏమైనా పరిమాణాలతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం తాండ్రియాల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం పరిశీలించి వనంలో పిచ్చి మొక్కలు గాని ముండ్ల పొదలు గాని ఉన్నట్లయితే వెంటనే తొలగించి, పండ్ల మొక్కలను ఇంకా పెంచాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి ,ఈ పి ఆర్ ఓ లక్ష్మణరావు, కథలాపూర్ తహసిల్దార్ ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందే..



### పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు

### మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు విలేకరి, రాయికల్, జులై 18:** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో 110 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 మాసాల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం

-2లో

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

**-గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**




**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 18:** ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారణే లక్ష్యంగా పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా



ఉంటూ, పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్ష కాలం దృష్ట్యా భారీ వర్షాలు కురిసే వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని కొనియాడారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు

-2లో

## అక్కపెల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేయాలి

**-పూర్తి అయితే పది గ్రామాల సాగునీటి సమస్యలు పరిష్కారం**

**-రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు**

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 18:** ధర్మపురితో పాటు మరో 10 గ్రామాలకు అందించే సాగునీటిని అందించే అక్కపెల్లి రిజర్వాయర్ పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ధర్మపురి మండలంలో ఆయన పర్యటించారు. అక్కపెల్లి చెరువును సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 72కోట్ల అంచనాతో అక్కపెల్లి రిజర్వాయర్ ను మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు నేటి ప్రభుత్వం నాటి పనులను కొనసాగించకుండా నిలిపియడం తో రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆరోపించారు. అక్కపెల్లి రిజేర్వాయర్ పూర్తి అయితే మండలంలోని పది గ్రామాలలో 5 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని త్వరగా పూర్తిచేసి సౌకర్యం కల్పించాలన్నారు. రైతుల సమస్యలను గుర్తించి ఆనాడు నియోజకవర్గంలో 14 లిఫ్టులు చెక్ డ్యాములు మంజూరు చేసి సౌకర్యం కల్పించామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి రైతులను పట్టించుకోవడంలేదని తెలిపారు. రంగదాముని పల్లెలో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన ధర్మపురి మండలంలోని దమ్మన్నపెట్ లో స్టార్టర్లు కాలిపోయిన స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.అధికారులు

-2లో

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో షుగర్ బోర్డ్స్ ఏర్పాటు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 18 :** విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చాలని మరియు వారికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా ప్రణాళికలను రూపొందిం చవలసిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సీబీఎస్ఈ నియమావళి ప్రకారం ఏర్పాటు చేసినటువంటి షుగర్ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు సీబీఎస్ఈ వారు దేశవ్యాప్తంగా షుగర్ బోర్డులను ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయ మని తెలుపుతూ ఈ బోర్డుల ద్వారా విద్యా ర్థులకు ఆరోగ్యకరమైన అలవా ట్లను తెలుపవచ్చుని, వారు




తీసుకున్నటు వంటి ఆహారాలలో కూడా మార్పు తీసుకురావడం జరుగుతుందని వారు చెప్పారు.అధికంగా చక్కెరను వినియో గించడం వలన విద్యా ర్థులకు అనేక సమస్యలు ఎదురవుతాయని ఆ సమస్యల ద్వారా విద్యార్థులు విజయాలను సాధించ లేకపోతున్నారని విచారం వ్యక్తం చేశా రు.ఆహారపు అలవాట్ల గురించి మరింత అవగాహనతో నిర్ణయాలు తీసు కునేందుకు ఇది అద్భుతమైనటువంటి అవకాశం అనేది తెలుపుతూ ఆరోగ్యకరమైన బాటలను వేయడం కీలకమైన అంశం అని చెప్పారు. అధిక చక్కెర తీసుకోవడం వలన కలిగే నష్టాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించడం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాటును ప్రోత్సహించడం లక్ష్యంగా మధుమేహాన్ని నియంత్రించడమే ధ్యేయంగా విద్యార్థుల్లో

-2లో

## మొదటి పేజీ తరువాయి

## అక్కపెల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేయాలి

సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే కేసీఆర్ కాళేశ్వరం రూపకల్పన చేసి అన్ని చెరువులను నింపే విధంగా చర్యలు చేపట్టారని, కేవలం ఒక్క పిల్లర్ కుంగిందని కేసీఆర్ ను బద్నామ్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయించి ప్రజలకు రైతులకు సాగునీటిని అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను రైతుల పట్ల అవగాహన లేక పాలన చేయడంతో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేవలం తప్పుడు విధానాలు అమలు చేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని, పది సంవత్సరాల కాలంలో రైతుల ఆత్మహత్యలు లేకుండా పాలన చేశామని, నేడు అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. అక్కపెల్లి రిజర్వాయర్ సంబంధించిన గోదావరి ఒడ్డున బావి తవ్వడం పూర్తయిందని, మిగతా పనులు పూర్తి చేసి చెరువులు నింపే విధంగా మంత్రి రైతులను ఆదుకోవాలని కోరారు. చాలామంది రైతులు నారు అలికి నీరు లేక నాట్లు వేయడానికి ఇబ్బందులు పడుతున్నారని నారును కాపాడుకోవడం కోసం చేతులతో నీరు పోస్తూ నారును బ్రతికిస్తున్నారన్నారు. కెసిఆర్ ను గత ప్రభుత్వాన్ని విమర్శ చేయడం తప్ప ప్రజల సమస్యలను రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయోరి రాజేశ్, సంగి సత్తెమ్మ, మోగిలి శేఖర్,గడ్డం మహిపాల్ రెడ్డి,సొల్ల భీమయ్య, ఒడ్నాల మల్లేశం,స్తంభం కాడి మహేష్,నక్క రాజేందర్ చుక్క రవి,చిర్నేని నర్సయ్య,బండారు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందే..

చారిత్రాత్మకమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,పాకీర్,మున్ను, కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,బత్తిని నాగరాజు, రాజీవ్, అశోక్,రాంకీ,రాజారెడ్డి,మసుద్,కటుకం సాయి,శివ,రాజేష్,రాజారెడ్డి,నవీన్,షాబీర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి

సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, సిఐ అనిల్ కుమార్, ఎస్సైలు ఎస్. రాజు, అనిల్, చిరంజీవి, రాజు నాయక్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో షుగర్ బోర్డ్స్ ఏర్పాటు

జంక్ ఫుడ్స్ మరియు కూల్ డ్రింక్స్ పట్ల ఆసక్తిని తగ్గించడానికి ఈ బోర్డును ప్రవేశపెట్టడం జరిగినదని వారు చెప్పారు.అధిక చక్కెర వినియోగంతో సంబంధం ఉన్న ఆరోగ్య ప్రమాదాల గురించి మరియు ఆరోగ్యకరమైన ఆహార ప్రత్యామ్నాయాలను గురించి తెలియజేశారు ముఖ్యంగా శరీరంలో అధికంగా చక్కెర ఉండడం వలన అనేక సమస్యలు ఎదురవుతాయని ఆ సమస్యలకు ఎటువంటి పరిష్కారం దొరకలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు విద్యార్థులు రానున్న రోజుల్లో తమ పుట్టినరోజు వేడుకలను మరియు ఇతర ఇతర వేడుకలను చాక్లెట్లు బదులుగా పండ్లను పంచాల్సిన అవసరం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నాటికలు చాలా ఆలోచింపచేసాయి మరియు ప్రశంసనీయమైనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 18. :** రోడ్ల నిర్మాణాలకు అటవీ భూమి సేకరణ పనులు పూర్తిచేయాలి అని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుఅన్నారు. బాచుపల్లి -గండిమైసమ్మ వరకు ఆరు వరసల రోడ్డు, బహదూర్ పల్లి నుంచి దూలపల్లి మీదుగా కొంపల్లి వరకు సాగే రహదారి నిర్మాణాలకు అటవీ భూమి బదలాయింపుపై రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం నాడు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అటవీశాఖ చీఫ్ ప్రిన్సిపల్ కన్సర్వేటర్ సువర్ణ, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ నవాజ్, జిహెచ్ ఎంసీ అదనపు కమిషనర్, కొంపల్లి మున్సిపల్ కమిషనర్, మేడ్చల్ అదనపు కలెక్టర్, తదితరులు పాల్గొన్న



ఈ సమావేశంలో రోడ్ల నిర్మాణానికి అవసరమైన అటవీ భూమి, ఫారెస్టేతర స్థలాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. సెప్టెంబర్ మొదటి వారంలో ఈ పనులకు శంకుస్థాపన జరిగే విధంగా యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన పనులన్నీ పూర్తి చేయాలని చెప్పారు. అటవీ శాఖకు చెందిన 19 ఎకరాల భూమి అప్పగింతకు సంబంధించి మొదటి దశ ఫార్మాలిటీలన్నీ గడువులోగా అయ్యేలా చూడాలని ఆదేశించారు. స్థానికులకు చెందిన భూముల సేకరణ, నష్టపరిహారం చెల్లింపులో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు. భూసేకరణకు పరిహారంగా ఇచ్చే నిధులను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే 8 శాసన నియోజకవర్గాల పరిధిలోని ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని మంత్రి అన్నారు. బహదూర్ పల్లి నుంచి కొంపల్లి రోడ్డులో అటవీ భూమి బదలాయింపునకు సంబంధించి స్టేజ్-1 ప్రక్రియ పూర్తయిందని ఫారెస్ట్ అధికారులు శ్రీధర్ బాబుకు వివరించారు. బాచుపల్లి గండిమైసమ్మ రోడ్డు నిర్మాణానికి అవసరమైన అటవీభూమి ట్రాన్స్ఫర్ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. సుభాష్ నగర్ పైపు లైన్, సెయింట్ యాన్స్ స్కూల్ రోడ్డు నిర్మాణం పనులను కూడా పూర్తి చేయాలని రెవిన్యూ, మున్సిపల్ అధికారులను శ్రీధర్ బాబు ఆదేశించారు.

# అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి

రాష్ట్ర కార్మిక మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 18.** అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం బోరబండలోని ఒడిబియం అమ్మవారి ఆలయంలో ఈరోజు ఘనం గా నిర్వహించిన పూజా కార్యక్రమంలో



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, నైవేద్యం అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం మరియు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు.ప్రాంత ప్రజలతో మమేకమై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ "మన మూలసాంప్రదాయాల లోతైన విలువలను ఇలాంటి భక్తి కార్యక్రమాల ద్వారా కొత్త తరానికి పరిచయం చేయడం అవసరం. గ్రామ దేవతల ఆశీస్సులతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజల ఉత్సాహం, భక్తిశ్రద్ధల నడుమ పండుగవాతావరణం సందడిగా సాగింది.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి: ఎమ్మెల్యే గంగుల

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 18:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సంఖ్యాపరంగా మున్నూరు కాపు జనాభా లెక్కలలో స్పష్టత లేదని, అన్ని రంగాల్లోనూ మున్నూరు కాపు కులస్తులు వెనుకబడిపోయారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో శుక్రవారం మున్నూరు కాపు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ గ్రామాల వారిగా మున్నూరు కులస్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. మున్నూరు కాపు ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాదింపు చర్యలతో ఎసిబి దాడులు చేపడుతున్నారన్నారు. జిల్లో పెడుతున్నారని అన్నారు. మున్నూరు కాపులు వెనుకబడిన కులానికి చెందినవారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు




కులస్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు కులుస్తులు రాజకీయంగా మరింత ముందుకు దూసుకుపోవాలని రాజకీయాలను ప్రక్షాళన చేసే స్థాయికి ఎదుగాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం మున్నూరు కాపు కులగనన చే పట్టాలి, మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలని, మున్నూరు కాపు అధికారులపై దాడులు ఆపాలని, కాచిగూడ పరిధిలో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహాన్ని ప్రభుత్వ అదీనం నుండి తీసివేసి ట్రస్ట్ కు అప్పగించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్ వెంకట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధా కిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్ పురుమళ్ళ శ్రీనివాస్ బొమ్మ రాత్రి రాజేశం జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నియోజవర్గ కోఆర్డినేటర్ మడ్డపల్లి శ్రీనివాస్ గంప వెంకన్న పొనుగంటి మల్లయ్య గాజుల వెంకటేశ్వర్లు నియోజకవర్గ ఇన్చార్జులు ముప్పిడి సునీల్ సత్తినేని శ్రీనివాస్ బొల్లం లింగమూర్తి దామెరకొండ సంతోష్ బండి దీపక్ ప్రశాంత్ మున్నూరు కాపు ఎంపీటీసీఎల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ అడ్వకేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ నాయకులు గ్రామ మండల పట్టణ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలి

**-మధ్యాహ్న భోజనంను పరిశీలించిన అధికారులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపెట్, ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్, కోమటికోండాపూర్ గ్రామల లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లోని ప్రభుత్వం విద్యర్థుల కు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ను మోడల్ స్కూల్‌లో తహశీల్దార్ వరప్రసాద్,కోమటికోండాపూర్‌లో మండల వ్యవసాయాధికారి అకు రాజుకుమార్,అమ్మకపెట్ పాఠశాల లో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌లు శు క్రవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తయారీలో వాడుతున్న కూరగాయలు, వంటనూనె, పప్పులు, బియ్యం నిల్వలను,వంటగది పరిసరాలు, విద్యార్థుల హ్యాండ్ వాష్ ను పరిశీలించి పలుసుచనలు చేశారు.అలాగే విద్యార్థుల తో కలిసి సహపంక్తి భోజనం చేశారు. నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం ప్రతి రోజు రుచికరమైన భోజనంను విద్యార్థులకు అందించాలని సూచించారు.ఇక్కడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ప్రధానోపాధ్యా యులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజాక్షేత్రంలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేసి పోరాడాలి

**-నాయకుల పై దాడులు సరికాదు... దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి**

**-ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (18) :** ప్రజాక్షేత్రం లో పార్టీలకతీతంగా అభివృద్ధి చేసి పోరాడాలి తప్ప ,నాయకుల పై దాడులు సరికాదు... దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ అన్నారు.శు క్రవారం ఆయన మాట్లాడుతు గల్ఫ్ కార్మికుల ఉద్యమ నాయకుడు,ఎన్ ఆర్ ఐ అడ్వైజర్ కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి పై బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి చెందిన అనుచరులు దాడి చేయడం సమంజసం కాదని , బాల్కొండ నియోజకవర్గంలో 18 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేసియా వచ్చిందని, చెప్పి వేల్పూరు గ్రామంలో చౌరస్తా దగ్గర మృతుల గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులను తీసుకొనివస్తామని, సవాల్ విసురుతున్నారని ప్రశాంత్ రెడ్డి కి చెప్పడంతో వారు, వారి అనుచరులు గుంపుగా వచ్చి ఇష్టం వచ్చిన రీతిలో దాడి చేయించడం అసభ్య పదజాలంతో దూషించడం జరిగిదని,ఎ పార్టీ కి చెందిన కార్యకర్తలు అయిన ఇలాంటి దాడులు చేయడం మానుకోవాలని, దాడి చేసిన వారిని గుర్తించి వారందరిపై, చట్టపరంగా శిక్షించాలని మాజీ ఎంపిపి కోరారు.

# మోతాదుకు మించి మందులు వాడితే పంటకు ముప్పే

**-మొక్కజొన్నలో యూరియా వాడకంపై అవగాహనలో ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్‌కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (18) :** రైతు లు తమ వ్యవసాయ క్షేత్రలలో వరి,మొక్కజొన్న, పసుపు, సోయా తదితర పంటలకు యురియ,అడుగు మందు తదితర మందు లు మెతజుకు మీంచి మందులు వాడితే పంటకు ముప్పెనని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలం మూలరాంపూర్ గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఇబ్రహీంపట్నం మండలంలో ప్రస్తుత వాన కాలంలో 8600 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు అవుతుందనీ, మొక్క జొన్న ప్రస్తుతం శాఖీయ దశలో, కొన్ని కొన్నిచోట్ల జల్లు పెట్టే దశలో ఉందని. అయితే రైతులు యూరియాని విచక్షణ రహితంగా అధిక మోతాదులో ఎకరానికి 5-7 బస్తాలు వాడుతున్నారని ,వాస్తవానికి ఎకరానికి మూడు లేదా మూడున్నర బస్తాలు మాత్రమే వాడాలి అన్నారు.అధికంగా యూరియా వాడటం వలన రైతులు వేసిన యూరియాలో కేవలం 30% మాత్రమే మొక్క తీసుకుంటుంది మిగతా మొత్తం ఆవిరి రూపంలో కామ నేలలు నిక్షిప్తం అయిపోతుందన్నారు.మండలంలో అధిక శాతం రైతులు వానాకాలం మొక్క జొన్న తర్వాత యాసంగిలో కూడా మొక్కజొన్న పంటని సాగు చేస్తున్నారు.ఇలా ప్రతి సారి మొక్క జొన్నకి అధిక మోతాదులో ఎరువులు అందించడం వలన పెట్టుబడి పెరగడం తో పాటు నేల రసాయనాలు నిక్షిప్తమై విషపూరితంగా మారుతుందని, అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులు కూడా అధికంగా వాడుతున్నారు. దీనివల్ల నేలలో నత్రజని మరియు బాసర స్థాయిలు పెరిగిపోయి మొక్కకి అవసరమైన ఇతర సూక్ష్మ పోషకాల లోపం ఏర్పడుతుంది.తద్వారా పంటలు దిగుబడి రానున్న రోజులలో క్రమేపి తగ్గుతుంది.కావున రైతులు మొక్కజొన్నకి ఎకరానికి మూడు బస్తాలు మాత్రమే వాడాలి అని సూచించారు. యూరియా మోతాదుని తగ్గించుకోవడానికి ప్రత్యామ్నాయంగా నానో యూరియా ని వాడాలి, సేంద్రియ ఎరువులను వాడడం, పంట మార్పిడి పప్పు జాతి పంటలు అయినటువంటి సోయాబీన్ పెసర మినుము వంటి పంటలతో పంట మార్పిడి చేసుకోవాలని సూచించడం జరిగింది తద్వారా మొక్కజొన్నను ఆశించి కత్తెర పురుగు మరియు ఇతర పురుగులు వ్యాధులు తర్వాత పంటకి రాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి సమస్యను పరిష్కరిస్తా

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 18 :** పార్కు గల్లి సమస్యను పరిష్కరిస్తా నని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. చినుకు పాడితే చాలు చిత్తడి అవుతున్న పార్కు దారి సమస్యను మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడం తో ఆయన సమస్యను స్వయంగా పరిశీలిం చారు. పార్కు దారికి కావలిసిన తగు నిధులు సమకూర్చే విదంగా చొరవ తీసుకుని సమస్య పరిష్కరించే విదంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్థానికులకు హామీ ఇచ్చారు.

## ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 18 :** ప్రయాణికుల పట్ల సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన సూచించారు. ఆర్టీసీ అధికారులు శుక్రవారం మర్యాద దినోత్సవాన్ని జగిత్యాల కొత్త బస్టాండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రయాణికులకు పుష్పాలు అందించి బస్సులోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళలకు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన, ఎస్టీఏ శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ బిఆర్ రావు, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి నర్సింగరావు మొక్కులు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జులై 18 :** మహాలక్ష్మి అమ్మవారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అమ్మవారు దయతో ప్రజలు సుఖ సంతోషాలతో బాగుండాలని పాడిపంటలు మంచిగా పండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులు అందరు సుఖసంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి జెట్టి లక్ష్మణ్ కొమ్ముల సంతోష్ రెడ్డి నాయన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాస గోరింటాకు సంబరాలు



**చురకలు విలేఖరి,జగిత్యాల, జూలై, 18 :** జగిత్యాల పట్టణ కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ లో గల స్టేట్ హైస్కూల్లో శుక్రవారం నాడు ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో విద్యార్థినిలు మహిళా ఉపాధ్యాయ బృందం చేతులకు గోరింటాకు అలంకరించుకొని సంబరాలు చేసుకున్నారు.తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ గోరింటాకు ఆషాఢ మాసంలో ఎందుకు అలంకరించుకుంటామంటే ఈ ఆశాడ సమయంలో వర్షాల కారణంగా వాతావరణంలో ఎక్కడ చూసినా రకరకాల బ్యాక్టీరియా వైరస్ వ్యాప్తి చెంది ఉంటుంది వంట గదిలో వస్తువులను ముట్టు కోవడం, ఇతరులను తాకినప్పుడు బ్యాక్టీరియా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం,ఫంగస్ నుండి వ్యాధులు రాకుండా దాన్ని అరికట్టడం కొరకు, జుట్టు నివారణ కోసం గోరింటాకును అలంకరించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి ,రాజ్యలక్ష్మి ఇన్చార్జ్ మల్లికార్జున్ ఉపాధ్యాయునిబృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్ -143 జిల్లా నూతన కార్యవర్గం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జులై 18 :** టియూడబ్యూజే హెచ్ 143 జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.శుక్రవారం జిల్లాలోని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిం చారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్,కోశాధికారిగా కటుకం రాజేష్,ఉపాధ్యక్షులుగా కాటుకం నాగారాజు,నేరెళ్ల సుభాష్, కనుక సంజీవ్,కల్వకొట చంద్ర ప్రకాష్, సహాయ కార్యదర్శులుగా యండీ సాజీద్ అలీ,గంట శ్రీనివాస్,నోముల నర్సిం హారెడ్డి,ఎండీ హైమద్,ప్రచార కార్యదర్శు లుగా రుద్ర రాంప్రసాద్,శికారి గోపి, సంయుక్త కార్యదర్శులు గా నాంద్యాడపు శ్రీనివాస్,బెజ్జారపు నవీన్,అర్గనైజింగ్ సెక్రెటరీలుగా తోకల పవన్,గాంధారీ రాజేంధర్ సామల్ల శ్రీనివాస్,బొద్దురి సతీష్,కార్యవర్గ సభ్యులుగా జిల్లా శ్రీని వాస్,అడేపు ఆశోక్,వేముల పరంధాలు ,ఎండీ ఫిరోజ్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు శికారి రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్,ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లు నూతన కార్యవర్గాన్ని అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు యూనియన్ బలోపేతానికి తమవంతు కృషి చేస్తారని తెలిపారు.

**టీయూడబ్ల్యూజే హెచ్ -143 జిల్లా సహాయ కార్యదర్శిగా ఎండి. సాజీద్ ఎన్నిక**

టియూడబ్యూజే హెచ్ 143 జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ ఆదేశాల మేరకు టియూడబ్యూజే హెచ్ 143 జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన నేటి మనదేశమ్ జిల్లా స్టాఫర్ మహ్మద్ సాజీద్ అలీ నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం పట్ల కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, పాత్రికేయులు అన్వర్ సిద్దీఖీ,మొహమ్మద్ ముసావీర్, అబ్దుల్ రబ్, ఫిరోజ్, సలావుద్దీన్, ఖాదర్, ముక్రం, ఖలీల్, జమీల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.నూతనంగా ఎన్నికైన సహాయ కార్యదర్శిగా ఎండి సాజీద్ అలీ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన యూనియన్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ, రాష్ట్ర, జిల్లా నాయకులు గంగుల రాంగోపాల్, శికారి రామకృష్ణ, అంజు గౌడ్, ముక్కెర చంద్రశేఖర్ తోపాటు తోటి పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యుల సహాయ సహకారాలతో యూనియన్ బలోపేతానికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు మూలస్తంభాలు

**-సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల జులై 18 :** ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం కల వ్యవస్థ జర్నలిజం రంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.యు.డబ్ల్యు జె(ఐజేయు)ఎన్నికల్లో విజేతలను ఘనం గా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి బెంజెక్కి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదరలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్,కోరేపు రాజ్ కుమార్,చింత నరేశ్,టిన్యూస్ మనోజ్,మహిళాజర్నలిస్టు సాకేత తదితరులను సన్మానించి వారి సేవలను హరి ఆశోక్ కుమార్ కొనియాడారు.హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ఆరోగ్యపథకాన్ని ప్రవేశ పెట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.తమ అసోసియేషన్ జర్నలిస్టులను సన్మానించిన సీనియర్ సిటీజేన్స్ సంఘం అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,యూసుఫ్ యాకుబ్ హుస్సేన్,కస్తూరి శ్రీమంజరి, గంగంజలజ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మమ్మకు మొక్కులు చెల్లింపు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 18 :** పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి డప్పు సప్పుల్లతో బోనం సమర్పించి నైవేద్యాలు ,సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సంఘం తరపున అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రజలందరు సుఖ సంతోషాల తో ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు సంగు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఓల్లాడపు లింబాద్రి, ఏశమేని గణేష్, బోడ్ల రాజేందర్, పుప్పాల ఆత్మారం, బోడ్ల రాహుల్, జెట్టి రూపేష్, బొడ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వివాదాస్పద భూమిని పరిశీలించిన ఆర్డీవో



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో శుక్రవారం గ్రామంలోని సర్వేనెంబర్ 311 ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అట్టి సర్వే నెంబర్ భుమి ని పరిశీలించారు. అనతరం ఎంజాయ్మెంట్ సర్వే చేయుటకు ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే లాండ్ సర్వేయర్ దేవరావు కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు వారి తల్లి పేరు మీద బడిలో చెట్లను నాటారు



**చురుకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూలై 18 :** మేడిపల్లిలో మా బడి జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి లో ఎకో క్లబ్ లో ఏక్ పేడ్ మాకే నామ్ 2.0 లో భాగంగా..పిల్లలు వారి తల్లి పేరు మీద బడిలో చెట్లను నాటించడం జరిగింది. వారి పేరు మీద ఒక సర్టిఫికెట్ కూడా వచ్చింది.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్. నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను పెట్టి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.అలాగే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వన మహోత్సవం ప్రాధాన్యతను వివరించడం జరిగింది.అటు తర్వాత ఆషాడ మాస గోరింటాకు మహోత్సవంలో భాగంగా పిల్లలచే గోరింటాకుతో చక్కగా అలంకరించుకోవడం జరిగింది.ఈ ఉత్సవంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సి.హెచ్. నాగమణి,ఉపాధ్యాయులు పి. శ్రీదేవి,మేరీ పద్మలత,పి.నాగన్న,ఏ.జ్యోతి,ఏ.భీమన్న,సొప్పరి శ్రీనివాస్,ఏ.లక్ష్మి లు పాల్గొని మన తెలంగాణ సంస్కృతిలో భాగంగా,ఆషాడ మాసంలో ఆరోగ్యరిత్య గోరింటాకు ప్రాధాన్యతను వివరించడం జరిగింది. ఇందులో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇందులో కొసమెరుపు ఉపాధ్యాయులు సొప్పరి శ్రీనివాస్,నాగన్న, భీమన్న సార్లు కూడా గోరింటాకు పెట్టుకోవడం జరిగింది.

# పోలీస్‌శాఖలో విషాదం...

**-పి.టిసి,డిఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జూలై, 18 :** ప్రస్తుత హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ లో ఏసిపిగా పని చేస్తున్నారు. ఆదర్శ దంపతులుగా ఉన్న ఆ కుటుంబంలో హాట్ స్ట్రోక్ విషాదాన్ని నింపింది., హుజురాబాద్ లో తన భార్య ఏసిపి మాధవి వద్దకు వెళ్ళిన మహేష్ బాబు ఒక్కసారిగా గుండెపోటుకు గురి కావడంతో వెంటనే హుజరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోవడంతో ఏసిపి మాధవి తో పాటు పోలీస్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎస్సై నుంచి ఇద్దరు ఒకేసారి సిఐ గా డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి ఫ్రెండ్లీ పోలీసుగా పలువురి మన్ననలు అందుకున్నారు. డీఎస్పీ మహేష్ బాబు మృతితో సిపి గౌస్ ఆలం తో పాటు పలువురు పోలీసు అధికారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాడ సంతాపం సానుభూతి తెలిపారు. ఏసిపి మాధవిని ఓదార్చారు.

# మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన యం.జి.గ్రూపు సభ్యులు



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి ,జూలై 18 :** ఆషాఢమాస బోనాల సందర్భం గా మెటుపల్లి పట్టణ శివారులోని మహాలక్ష్మీ అమ్మవారికి యం.జి.గ్రూపు సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మెటుపల్లి పట్టణ మరియు చుట్టూ ప్రక్కల అన్ని గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కూరవాలని ప్రజలందరు పడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకొని మొక్కలు చెల్లించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రాంప్రసాద్, ఆకుల ప్రవీణ్, అంగడి పురుషోత్తం, పన్నాల మాధవ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, బొడ్ల గౌతమ్, కోరుట్ల రాజు,బీరుకుల విజయ్,పొల్కం శివ, రమేష్ యాదవ్ దైవిక్ పటేల్, హిమాన్షు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలి చేయూత

**-ఎవరో వస్తారని...ఏదో చేస్తారని ఆశించకుండా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి**
**-వచ్చే జీతం నుండి పాఠశాలకు రంగులు, చిత్రాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (18) :** ఎవరో వస్తారని...ఏదో చేస్తారని ఆశించి నిరశచందకోయి అన్న శ్రీ శ్రీ మాటకు అదర్శంగా నిలిచి తమ చదువు చెప్పె విధ్యర్దుల కోసం తమ వంతు ప్రాత ఉండాలనే సంకల్పంతో పాఠశాలకు మెరుగులు దిద్దించి అదర్శంగా నిలిచిన ప్రదానోపాధ్యాయు రాలీ కథనం ఇది జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల (బండమిది బడి) దాదాపు 50 సవత్సరాల క్రితం గ్రామంలో ఒక్కటే పాఠశాల ఉంది ఇక్కడ చదువు కున్న ఎందరో విధ్యర్దులు మంచి స్దానలలో,స్ధాయికి చేరుకున్నారు. ప్రస్తుతం గత కొన్ని సవత్సరల నుండి ఎందరో ఉపాధ్యాయులు విధ్యర్దులకు విధ్య బుద్దులు నేర్పుతు ముందుకు సాగుతున్నారు.ఇక్కడ మౌళిక వసతులు అంతత మాత్రమే ఉన్న చేసెది ఎమి లేక ఉన్నతలో సద్దకు పోతు పాఠశాల అమ్మబడి కమిటీ సహకారంతో పలు కార్యక్రమాలు చేస్తు ముందుకు సాగుతు న్నారు.2024 జున్ 09న ప్రమెషన్ పైన ప్రాధమిక పాఠశాల ప్రదానోపాధ్యా యురాలిగా బండారి గంగమణి భాధ్యతలు స్వికరించారు. అప్పటికే ఇక్కడ 50 మంది విధ్యర్దులు 1 తరగతి నుండి5 తరగతి వరకు ఉన్నారు. వీరికి సౌజన్య, హర్షశ్రీ ,గంగమణి టిచర్లు ఉండగా 2024 సవత్సరం గడిచింది. అపాటీకే వేసవి సేలవు లు వచ్చేసాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమం నిర్వహించగా దాదాపు నెలరోజుల పాటు అమ్మ అదర్శ కమిటీ చైర్మన్ మగ్గిడి భవని,సభ్యుల సహకారం తో బడి ఇడు పిల్లలను బడిలో చెర్పిం చాలని ర్యాలి నిర్వహించి, గ్రామంలో ఇంటీటీకి తిరిగుతు ప్రవేటు పాఠశాల కు దిటుగా తమ పాఠశాల లో ఉండే సౌకర్యలను వివరించారు.కాని పాఠశాల లో అంత బయట పెచ్చులు ఉడి ఉడటం తదితర సమస్యలు గమనించిన ప్రధానోపాధ్యా యురాలు ప్రవేటు ప్రాఠశాల మాదిరిగా రంగు లు, బోమ్మలు తదితర సౌకర్యలు ,పిల్లలకు అటవస్తువులు ఉంచి విధ్యర్దుల కు ,వారీ తల్లి తండ్రులను అకట్టుకునేల స్వంత జితం దాదాపు 50 వేల వరకు ఖర్చు చేశారు.ప్రస్తుతం 1 వతరగతిలో- 08,2 వతరగతిలో- 09,3 వ తరగతిలో -06,4వ తరగతి లో - 03,5వ తరగతిలో -13 మెత్తం 40 మంది విధ్యర్దుల సంఖ్య ఉంది ఇక్కడ పని చేస్తున్న సౌజన్య టిచర్ డిప్యుటేషన్ పైన తిమ్మపుర్ తండకు బదిలి చేశారు.

**సౌకర్యలు కల్పిస్తె మరింత సంఖ్య పెరుగుతోంది...**

పాఠశాల లో తరగతి గదుల సంఖ్య తక్కువగా ఉన్నందున రెండు రెండు తరగతులకు ఒకె రుం వాడుకోవటం జరుగుతుంది.విధ్యర్దుల కు పాఠశాలలో చదివు అర్దం కాదు.

**విద్యార్థులతో సామాజిక కార్యకర్యక్రమాలు**

పాఠశాలలో దేశ నాయకులు పుట్టినరోజులలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు,పలు సామాజిక సేవ కార్యక్రమంలు చేస్తు విధ్యర్దుల కు అవగాహన తో పాటు, హరీత హరంలో మెక్కలు నాటడం,ఆషాడమాసంలో సామూహిక గోరింటాకు ఉత్సవం, జనవరి 26,అగస్టు15 స్వతంత్ర, గణ తంత్ర దినోత్సవలలో పిల్లలతో సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పలు పాఠశాలల ఆదర్శంగా నిలుస్తున్నారు.

**టిచర్ డిప్యుటేషన్ రద్దు చేయ్యాలి...**

**బండారి గంగమణి (ప్రధానోపాధ్యాయురాలు వేములకుర్తి)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల కృషి చేశాం. ప్రస్తుతం ఒక టీచర్ లేకపోవడంతో అన్ని క్లాసులు కలిపి రెండు తరగతి గదుల్లో విద్యాబోధన జరుగుతుంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారు.డిప్రెషన్ రద్దుచేసి తిరిగి వేములకుర్తి పంపేల ఉన్నత అధికారులు చూడాలి.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాలు

**-సాంస్కృతిక పాటలకు నృత్యాలు**
**-ఉపాధ్యాయులు, విద్యార్థుల సంబరాలు**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ బోనాల పండుగసంధర్భంగా ముందస్తు ఉత్సవాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బోనాలను ఏర్పాటు చేసి గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మెక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేకంగా డీజే ను ఏర్పాటు చేసి విద్యార్థులు ఉపాధ్యాయులు అమ్మవారి పాటలకు నృత్యాలు చేసి ,సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధిత విషయాలను విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదండపాణి, ఉపాధ్యాయులు సత్య స్వామి, అనిల్ కుమార్ ,భరత్ కుమార్, రమేష్ ,శేఖర్, విజయలక్ష్మి, రమేష్, ముత్యం, అంగన్వాడి టీచర్ రమ్య ,విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 18 :** కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలంలోని కేజీబీవీ ధరూర్ క్యాంప్ వీక్లీ బజార్ పురాణిపేట్ మోతే గోపాలరావుపేట్ కొత్తవాడ కజీపూర్ పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీలో ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న మినిమం టైమ్ స్కేల్ ,కేర్ టేకర్ నియామకాలు ,సమ్మె కాలానికి వేతనం,వ్యాయామ ఉపాధ్యా యులకు సి ఆర్ టి లతో సమానంగా వేతనాలు ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. గతంలో కేజీబీవీ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న కొన్నిసమస్యలను పి ఆర్ టి యు టి ఎస్ ద్వారానే సాధించామ న్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు విద్యా దేవి, పద్మ, మహిళ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శశికళ, ఉపాధ్యక్షురాలు చందన,రాష్ట్ర కార్యద ర్శులు ప్రభాకర్,అనుజ,జిల్లా ఉపాధ్యక్షు రాలు శ్రీదేవి, సుజాత, ప్రవీణ్, షఫీ, రమేష్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని వినతి

**-జువ్వాడి నర్సింగరావుని కలిసిన రైతులు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి జూలై 18 :** మండలం వెల్లుల్ల జగ్గాసాగర్ మేడిపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఎస్సారెస్పీ కెనాల్‌లో నీరు లేక కులాలు ఎండిపోతున్నాయని ఇట్టి విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన జువ్వాడి నర్సింగరావు ఎస్సారెస్పీ సంబంధిత అధికారులు టీఎంసీ ఎస్సీ ఈఈ లతో మాట్లాడి ఎస్సారెస్పీ నీటి విడుదల చేయాలని అధికారులకు తెలుపగా సానుకూలంగా స్పందించిన అధికారులు నీటి విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వెల్లుల్ల జగ్గాసాగర్ మేడిపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ మండల ప్రాథమికపాఠశాల (బండమిది బడి)ప్రధనోపాధ్యయురాలు బండారి గంగమణీ తన కీ వచ్చే జితం సుమారు 50 వేలతో పాఠశాల కు రంగులు, విద్యార్థులను ఆకట్టుకునే రంగవల్లులు వేయించి పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ప్రధానోపాధ్యాయురాలను శుక్రవారం పాఠశాల లో శాలువతో సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి జిల్లా సయ్యుక్త కార్యదర్శి పెంట లింబద్రి, పలు పాఠశాల ప్రదానోపాధ్యాయులు సారంగపాణి, శంకర్, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ మగ్గిడి భావని, విడిసి చైర్మన్ గుమ్మల గంగన్న, దేవాలయ కమిటీ చైర్మన్ నాంపల్లి వెంకటాద్రి, లింగం, పుప్పాల నగేష్, బక్కి నవీన్, కోట రామానుజం, మగ్గిడి రవి, బుర్రి ముత్యం, రెడ్డవేణి లక్ష్మినర్సయ్య, బెజ్జరపు శ్రీనివాస్, బెజ్జరపు శ్రీకాంత్,రాధరపు లింగం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ,విధ్యర్దుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగాలలో జిపి నిర్మాణానికి భూమిపూజ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శు క్రవారం ఎంపీడీఓ జక్కుల శ్రీనివాస్, జిపి స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో ఆర్. శేఖర్ లు భూమిపూజ చేశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు నూతన జిపి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ గొల్లతిరుపతి, మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, నక్క మౌనిక - రవితేజ, దాసరి సత్తయ్య,ఏ ఎం సి డైరెక్టర్ జూపాక ప్రవీణ్, మాజీ ఉప సర్పంచులు గుండాటి సందీప్ రెడ్డి, పోరండ్ల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు, నక్క లక్ష్మణ్, మన్నే జితేందర్, మన్నేసురేష్,గుమ్ములవెంకటేష్, రాపాక రాజయ్య,జోగుపోచన్న, నక్కపోచయ్య,రాపాకసత్తయ్య, కుశనపెల్లి లక్ష్మణ్, మూగల శేఖర్, ఆర్.ఐ రాంరెడ్డి, పిఆర్ ఏ ఈ రాజు,పంచాయతీకార్యదర్శి శ్రీనివాస్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 18 :** ఆరు గ్యారెంటీలు,420 హామీలు, మోసపూరిత వాగ్ధానాలు, అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సుమారు 20 నెలల్లో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లురి రాంచెందర్ గౌడ్ విమర్శించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కాప్పుర్రావుపేట,శాఖాపూర్ గ్రామాల్లో, బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాంచెందర్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులకు 24 గంటల కరెంట్,ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడరన్నారు.కాంగ్రెస్ పార్టీ మోస పూరితమైన హామిలిచ్చి గద్దెనెక్కిందని. అందుకని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసి స్థానాలు,జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ కోసం పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,పెద్దూరి భరత్ కుమార్,మాజీ మండల అధ్యక్షుడు మూగల సత్యం,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల సురేష్,మాజీ సర్పంచ్ లు బాలసాని రవి గౌడ్, ముల్కల్ల గంగారాం,బాలసాని సత్యం, రామిల్ల సనీల్, బిడారి తిరుపతి, పోడేటి రవి,అల్లం శంకరయ్య, కునమల్ల లింగయ్య,మహిళ నాయకురాలు కాల్వ శిరీష,గాజుల రాకేష్,గాజుల బానేశ్, తరల్ల గట్టయ్య, ఎర్రం తిరుపతి, తరాల్ల నవీన్,బత్తిని భరత్, బత్తిని నర్సయ్య, గాజుల లచ్చయ్య,గాజుల స్వామి, పంజాల మల్లేష్,బిరుదు నరేష్,అరెపల్లి సంజీవ్,అజయ్,హనుమంతు,ఎల్లయ్య, తనుగుల మల్లేష్,తనుగుల సురేష్, బొడ్డు భూమయ్య,తనుగుల దుర్గయ్య, ఎం డి అనీఫ్, ఎం డి రహీం,తనుగుల మహేష్,బొడ్డు భూమయ్య, తనుగుల దుర్గయ్య,కొత్త హరీష్,మిరాల రమేష్, తీర్థాల చిన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 18 :** అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కోరుట్ల మండలం చిన్న మెట్ పల్లి గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన (పిఎంజిఎస్ వై) పథకం కింద నిర్మాణం జరుగుతున్న హై లెవెల్ బ్రిడ్జి, చిన్న మెట్పల్లి నుండి కట్లకుంట వరకు, కట్లకుంట నుండి తొంభరావుపేట వరకు చేపడుతున్న తారు రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు,పశువులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా జాగ్రత్తగా కొనసాగించాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ లేకుండా, అన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి గ్రామీణ యోజన పథకం కింద చేపట్టిన ఈ ప్రాజెక్టులు గ్రామీణ రవాణా వ్యవస్థకు పట్టుని అందిం చేందుకు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ అన్నారు. నిర్మాణ పనులను సమయానికి పూర్తి చేయాలని సంబం ధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఈపీఆర్వో లక్ష్మణరావు, మండల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో భారాస గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**చురకలు విలేకరి, ఎండపల్లి, జులై 18 :** స్థానిక ఎన్నికల్లో భారాసా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎండపల్లి భారాస మండల అధ్యక్షులు సింహచలం జగన్ అన్నారు. ఎండపల్లి మండల కేంద్రంలో భారత పార్టీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎండపల్లి మండలాన్ని ఏర్పరచడమే కాకుండా ఊరు మొత్తం ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు కూడా ఇంటింటికి అందించారని,ఐక్యంగా ఉంటూ వచ్చే ఎన్నికల్లో భారా స పార్టీ తన సత్తాను చాటాలని ఎండపల్లి మండల జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు అన్ని కైవసం చేసుకునే విధంగా ముందుకెళ్లాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చేర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం,మెరుగు జానీ,చుంచు మల్లేశం,పడిదం నారాయణ,పడిదం వెంకటేష్,చందు, ఉప్ప రాజయ్య,లచ్చయ్య,మాజీ ఉప సర్పంచ్ మైలారపు సతీష్,మారం జగన్మోహన్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశు వైద్యశాలలో ఆకస్మిక తనిఖీలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 18 :** జగిత్యాల జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు శుక్రవారం ధర్మపురి లోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కేంద్రంలో నిర్వహించబడుతున్న అన్ని అధికారిక రికార్డులు మరియు రిజిస్టర్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పశువుల చికిత్స, టీకా కార్యక్రమాలు, వ్యాధి పర్యవేక్షణ, కృత్రిమ గర్భధారణ సేవలు మరియు మందులు మరియు పరికరాల లభ్యతతో సహా స్థానిక రైతులకు అందించబడుతున్న వివిధ పశువైద్య సేవల గురించి ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నారు. సేవా పంపిణీలో క్రమబద్ధమైన రికార్డుల నిర్వహణ మరియు పారదర్శక విధానాన్ని ఆయన ప్రశంసించారు. ధర్మపురి చుట్టుపక్కల వ్యవసాయ సమాజానికి నాణ్యమైన పశువైద్య ఆరోగ్య సేవలను అందించడంలో ఆయన అద్భుతమైన కృషికి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ దుంపల వేణుగోపాల్ నిబద్ధత అంకితభావం పట్ల డాక్టర్ వేణుగోపాల్ రావు సంతృప్తి వ్యక్తం చేశారు. పశువుల పెంపకందా రులను చేరుకోవడంలో మరియు జంతువుల ఆరోగ్యం, సంక్షేమం కోసం సకాలంలో జోక్యం చేసుకునేలా చేయడంలో డాక్టర్ వేణుగోపాల్ నిజాయితీగా చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామంలోని 33/11 విధ్యుత్ సబ్ స్టేషన్ లో శనివారం విధ్యుత్ మరమ్మతులు జరుతున్నందున ఫిడర్ పరిధిలో విధ్యుత్ అంతరాయం కలగనీందని శుక్రవారం ఎఇ సతిష్ తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విధ్యుత్ నిలిపివేయడం జరుగుతుంది. కావున సబిస్టేషన్ పరిదిలోని విద్యుత్ వినియోగదారులు ,రైతులు సహకరించాలని ఎఇ పెర్కోన్నారు.

## మాజీ మంత్రి కొప్పులకు నాయకుల శుభాకాంక్షలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** బిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘంఇంచార్జి గా నియమితులైన సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను శుక్రవారం ఎండపల్లిమండల బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలుతెలిపారు.ఈకార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షులు సింహాచలం జగన్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిడిఓ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 18 :** స్థానిక మండల అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మొదట ఎంపిడిఓ కు స్థానిక తహశీల్దార్ ఆర్ శేఖర్ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హజరయ్యారు.ఎంపిడిఓ జన్మదినం సందర్బంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొచ్చిన కేక్‌లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,బిజెపి జిల్లా నాయకులు గుంత సంతోష్, గుమ్మల వెంకటేష్, నల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జులై 18 :** మెట్‌పల్లి మండల పరిషత్ కార్యలయంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మండలంలోని ఇండ్ల లేని వారిని గుర్తించి ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రత్యేక చొరవతో 76మందికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను ఆయా స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్లు,గ్రామ కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# యువకుడిని హతమార్చింది యువతి బంధువులే

**-కేసు నమోదు వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ వెల్లడి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్(26)ను పథకం ప్రకారమే ముగ్గురు వ్యక్తులు గురువారం హత్య చేసినట్లు వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ ప్రకటించారు. మృతుడు మల్లేష్ కు అదే గ్రామానికి చెందిన నైనాల రాజిరెడ్డి ఏరాజన్న కూతురు విషయంలో గతంలో గొడవలు , జరిగినట్లు ఈ విషయంలో వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో మృతుడి పై కేసులు కూడా నమోదు అయినట్లు తెలిపారు. ఈ విషయంలోనేమల్లేష్ పై ఆగ్రహం పెంచుకున్న యువతి తండ్రి నైనాల రాజిరెడ్డిఏరాజన్న అతని తమ్ముడైన నైనాల మల్లా రెడ్డిఏమల్లేష్ మరియు అతని స్నేహితుడైన చింతల హరీష్ కొత్తపేట అనువారు ముగ్గురు కలిసి పథకం ప్రకారం వెల్గటూర్ లోని కోటిలింగాల రోడ్డులో గల పాత వైన్స్ వెనకాలకు తీసుకువ చ్చి కత్తితో పొడిచి చంపి హత్య చేసినట్లు మృతుడి తండ్రి సల్లూరి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శుక్రవారం ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు. ఇదిలా ఉండగా తన కూతురును ప్రేమించాడనే కక్షతో కులాలు వేరుకావడంతో పరువుకోసం మా కుమారుడిని హత్య చేశారని నిందితులను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని మృతుడి తల్లిదండ్రులు, బంధువులు కోరుతున్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

**-కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ**

**-మహిళల ఆర్థిక సాధికారతకు కట్టుబడి ఉన్నాం**

**మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 18 :** అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ అని మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండలం పర్లపల్లి రైతు వేదికలో పర్లపల్లి, నల్లగొండ మొగిలిపాలెం, పోలంపల్లి గ్రామాల ప్రజలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉత్తర్వు కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటివి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని చెప్పారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని అన్నారు. ఏకకాలంలో రూ. 9వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని, రాష్ట్రంలో సుమారు 60వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాలలో వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేరు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని వివరించారు.మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.వారి ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్నామని వివరించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు.వివిధ ప్రభుత్వ పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వ్యాపారం చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తోందని, తద్వారా వారు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 150 స్వయం సహాయక సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 78 వేలకు పైగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జులై 18 :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలో 2 లక్షల లోపు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 9 రోజుల్లో 9000 కోట్ల రైతులకు పెట్టుబడి సహాయం క్రింద రైతు భరోసా నిధులు అందించమని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు నిరంతర ప్రక్రియలో అందిస్తున్నామని ,ఇళ్ళు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తున్నామని, నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు చేశామని తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికలలో కొడిమ్యాల మండలంలో అన్ని ప్రదేశికాలలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని తెలిపారు. గత సర్కార్ పాలనలో ప్రజలు త్రివ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పుడిప్పుడే రాష్ట్రం ఆర్థిక పురోగతి సాధిస్తుందని రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని, ప్రజలలో వస్తున్నా ఆదరణ ఓర్వలేక ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, రాబోవు రోజుల్లో ప్రజలే ప్రతిపక్షాలకు బుద్ధి చెపుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మాజీ కే, డి, సి, సి ల్, బి డైరెక్టర్ గుడిమాల్లిఖార్జున్ రెడ్డి,కొండగట్టు ఆలయ డైరెక్టర్ కొందూరి రాజేష్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, నాయకులు గోల్కొండ రాజు, దుమాల నర్సయ్య, కంచర్ల రవి, చిలువేరి ప్రసాద్,గుర్రం ప్రవీణ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి, ముమ్మాడి స్వామీ,పాశం కిషన్ రెడ్డి,శ్రీనివాస్, మంద శ్రీనివాస్, సాయి,శ్రీకాంత్, నగేష్,నరేష్, సన్నీ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు సన్మానం



**చురకలు విలేకరి మెట్ పల్లి రూరల్, జులై 18 :** మెట్ పల్లి మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యన్.నీతను శుక్రవారం మండలంలోని జగ్గసాగర్ గ్రామస్థులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమములో ఆర్ఐ ఉమేష్,మాజీ ఎంపిటీసీ పుల్ల జగన్,ఏళ్ల చంద్రయ్య రాజేంద్రప్రసాద్,బొమ్మెన రఘుపతి,సురేష్,శేఖర్ పాల్గొన్నారు.

## ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 18 :** సహకార సంఘాల్లో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా సహకార అధికారి మనోజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిట్టాపూర్, సిర్ పూర్, మల్లాపూర్, ముత్యంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని సహకార సంఘాల ఆధ్వర్యంలో యూరియా విక్రయాలపై ఆయన తనిఖీలు చేసి స్టాక్ వివరాలను పరిశీలించారు.ఎరువులను పిఒఎస్ మిషిన్ ద్వారానే విక్రయించాలని ఆదేశించారు. రైతుల ఆధార్ కార్డు పట్టాదారు పుస్తకాల ద్వారా పంట విస్తీర్ణాన్ని ఆధారం చేసుకుని యూరియాను విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్, నిజాముద్దీన్ సహకార సంఘాల కార్యదర్శిలు రవితేజ, రాజేశ్వర్, రమేష్ తదితరులున్నారు.

## కేజీ వీల్ ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు

**చురకలు ప్రతినిధి కోరుట్ల జులై, 18 :** కోరుట్ల మండలంలోని చిన్న మెట్టుపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ప్రభుత్వ రహదారిపై కేజీ వీల్ ట్రాక్టర్‌ను అక్రమంగా నడిపిస్తున్న ఘటన చోటు చేసుకుంది. ట్రాక్టర్ (B.No: TS 04 ES 5718) ను కట్లకుంట గ్రామానికి చెందిన డ్రైవర్ నడుపుతుండగా, పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. విజయ్ కుమార్ అతడిని గుర్తించారు.ప్రభుత్వ రహదారిపై కేజీ వీల్ ట్రాక్టర్ నడపడం వల్ల పక్కదారి దెబ్బతినే ప్రమాదం ఉన్నందున,పై డ్రైవర్‌పై అధికారికంగా ఫిర్యాదు నమోదైంది. దీనిపై సంబంధిత చట్టాల ప్రకారం ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం అంశంలో కేసు నమోదు చేయబడినది.అధికారులు ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్టు సమాచారం.

## జిల్లా ఉపాధ్యక్షుడిగా కాటం నాగరాజు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 18 :** జగిత్యాల జిల్లా టియుడబ్ల్యుజె హెచ్ 143 ఉపాధ్యక్షునిగా కాటం నాగరాజు, సంయుక్త కార్యదర్శి బెజ్జారపు నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని, టియుడబ్ల్యుజె హెచ్ 143 సంఘ బలోపేతానికి పని చేస్తామన్నారు. వీరి నియామకం పట్ల మెట్పల్లి టియుడబ్ల్యుజె హెచ్ 143 అధ్యక్షుడు లక్కం మల్లేష్ శుభాకాంక్షలు తెలిపారు.



# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**
**-కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జులై 18 :** విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అన్నారు. శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి కమీషనర్‌కు స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కమీషనర్ గౌస్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందు పరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ,టీఎస్-కాప్, హెచ్ఆర్ ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలిం చి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదై న సైబర్ నేరాల గురించి తెలుసు కొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి,వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయిం చాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్,రిసెప్షన్, కోర్టు డ్యూటీ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్,సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకో వాలని సూచించారు.నిజాయితీ, క్రమ శిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించా లని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్,పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి, సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, రూరల్ పోలీస్ స్టేషన్లోని ఎస్సైలు లక్ష్మారెడ్డి, తాంత్ర నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద మెరిట్ విద్యార్థులకు
# ఆర్థిక సహాయం అభినందనీయం



**-రాష్ట్ర మంత్రి అడ్లూరి**
**-లయన్స్ క్లబ్ ద్వారా 21మంది విద్యార్థులకు చెక్కుల పంపిణి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట,లక్ష్మి నారాయణ మేనేజర్ ముత్తూట్ సీఎస్ఆర్ ఫౌండేషన్ వారురాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమెడికల్, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలల్లో మెరిట్ ద్వారా ప్రవేశం పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల కు వారి కోర్సు పూర్తి చేసే వరకు పూర్తిస్థాయి ఫీజుకు మద్దతు ఇచ్చే విధంగా 40 లక్షల రూపాయల ఆర్థిక సహాయంలో భాగంగా శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెక్కులను సచివాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మొత్తం 21 మంది విద్యార్థు లు లబ్ధిదారులుగా ఎంపికకాగా అందులో 10 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు10మంది ఇంజినీరింగ్,1నర్సింగ్ విద్యార్థి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లా డుతూ సామాజికంగా,ఆర్థికంగా వెనుక బడి మెరిట్ సాధించినా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు తమ విద్యను నిర్భయంగా కొనసాగిం చేందుకు ఆర్థిక సహాయం అందిస్తూ అద్భుత అవకాశం కలుగజే స్తునందుకు లయన్స్ క్లబ్ వారిని అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను
# వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 18 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్స హించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులులను ప్రారంభించేలా అధికారులు చూడాలని,ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు,నిబంధనలకు అనుగుణం గా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్లనిర్మాణాలను కలెక్టర్ శు క్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు గ్రామంలో ఎన్ని కుటుం బాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇండ్లనిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల.నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి,హౌసింగ్ పిడి ప్రసాద్, కథలాపూర్ తహసీల్దార్,ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఏఎంసీ చైర్మన్




**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 18 :** మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కూన గోవర్ధన్ శుక్రవారం బాసరలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును ఆయన శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్,మమ్మాయి సచిన్,కూనసాయితేజ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 18 :** గొల్లపల్లి మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు. ప్రముఖ వ్యాపారస్తులు ఏనుగు శ్రీనివాసరెడ్డి తల్లి మృతిచెందగా ఆయనను పరామర్శించారు. గాయంతో బాధపడుతున్న చెవులమద్ది రాజయ్యను పరామర్శించారు. ఆత్మకూరు దీకొండ లక్ష్మణ్ తండ్రి మృతి చెందగా పరామర్శించారు. మాజీ మంత్రి వెంట బొల్ల రమేష్, జలంధర్, మాధవరావు,కిషన్, గంగారెడ్డి, రవీందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరామర్శ



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 18 :** మండల కేంద్రానికి చెందిన గా జుల శ్రీనివాస్ గురువారం గుండెపోటు తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్ర వారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు చల్లురి రాంచందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,మాజీ సర్పంచ్ లు గాజుల సతీష్,ముల్కల్ల గంగారాం,కొప్పుల సురేష్‌గాజులసుమన్, తదితరులున్నారు.

## లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల అందజేత



**చురకలు విలేకరి, బీర్పూర్, జులై 18 :** బీర్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా శుక్రవారం లబ్దిదారులకు మంజూరైన ప్రొసిడింగ్ పత్రాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మసర్తి రమేష్. ఎంపిడివో భీమేష్, కార్యదర్శి నరేష్, కమిటి సభ్యులు శంకర్, రాజేందర్, రవీందర్, శ్రీనివాస్, మల్లేష్, ధనుంజయ్, శ్రీనివాస్, యాదగిరి, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.